నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 22 డిసెంబర్ 2025

పేజీలు - 08

కలమల్ల తొలి తెలుగు శిలాశాసనానికి

ప్రపంచ ప్రాచుర్యం తీసుకువస్తాం..!

స్వర్ణ భారతి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీప వెంకట్

కడప బ్యూరో, మేజర్న్యూస్ : కలమల్ల లోని తొలి తెలుగు శిలాశాసనంను ప్రపంచ ప్రాచుర్యం లోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని, భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించే బాధ్యత అందరిపై ఉందని.. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తనయ, స్వర్ణ భారతి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీప వెంకట్ పేర్కొన్నారు. ఆదివారం కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం, కేంద్ర గ్రంథాలయంలో జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో భారత 13వ ఉపరాష్ట్రపతి గౌ. శ్రీ. ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి మానసపుత్రిక "స్వర్ణభారత్ ట్రస్ట్" సౌజన్యముతో.. కీ.శే. డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి "బ్రౌన్ శాస్త్రి" గారి శతజయంతి (1925-2025) సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన తొలి "తెలుగు శిలా శాసనం" నమూనా (రెప్లిక) స్థూపాన్ని స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గౌ.శ్రీమతి ఇమ్మణ్ణి దీపా వెంకట్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అక్కడి బ్రౌన్ శాస్త్రి శీతల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇమ్మణ్ణి దీపా వెంకట్‌తో పాటు.. శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల), సభా అధ్యక్షులుగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి గౌఎఎ ఆచార్య బి. రాజశేఖర్, అధ్యాపకులు, ప్రముఖ రచయిత, చిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్, కలమల్ల ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు వర్మ వంశీకులు పివిఎల్ఎన్ రాజు, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి. పార్వతి హాజరయ్యారు. కార్యక్రమంలో దీపా వెంకట్ మాట్లాడుతూ.. తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. తన తండ్రిగారి జిల్లా పర్యటన అనంతరం కలమల్ల తెలుగు శాసనను ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం కల్పించినందుకు గర్వంగా ఉందన్నారు. శిలాశాసన నమూనాను తమ ట్రస్టు ద్వారా సిపి బ్రౌన్ గ్రంథాలయంలో నెలకొల్పడం అదృష్టంగా భవిస్తున్నామన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా

నిండు జీవితానికి..

రెండే చుక్కలు

చిన్నారుల ఆరోగ్యమే మహాభాగ్యం పల్స్ పోలియో కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, శ్రీనివాసరెడ్డి

కడప రూరల్, మేజర్న్యూస్: చిన్నారుల నిండు జీవితానికి రెండే చుక్కలు,పల్స్ పోలియో చుక్కలు తల్లులు 0-5 లోపు పిల్లలకు తప్పని సరిగా వేయించాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కోరారు. ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం కడప ఎమ్మెల్యే యూపిహెచ్ హాస్పిటల్ లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి 23 వ డివిజన్, రాజీవ్ నగర్‌లో ..మిగతా 2పేజీలో

జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే..

రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి

రక్తనా శిబిరానికి విశేష స్పందన

వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు

53 కేజీల కేక్ కట్ చేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

పులివెందుల మేజర్న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భాకరాపురంలో ఉన్న ఆడిటోరియంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ విగ్రహానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాదులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందని ఈ పాలన అంతమొందించాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి ..మిగతా 2పేజీలో

సమాజాభివృద్ధికి వడ్డెర ఓబన్న

త్యాగాలు స్ఫూర్తిదాయకం

వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణలో టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి

కడప రూరల్ మేజర్న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న త్యాగాలు సమాజాభివృద్ధికి స్ఫూర్తిదాయకమని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి లు కొనియాడారు. మద్రాస్ రోడ్ లోని వైయస్సార్ సర్కిల్ కూడలిలో వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆదివారం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ హక్కుల పరిరక్షణకు, బీసీ వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీ అధికారంలోనే సాధ్యపడుతుందని, బీసీల పరిరక్షణకు అండదండగా నిలుస్తుందని చెప్పారు. అన్నివేళలా బీసీలకు తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వడ్డెర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో..

హిందూ సమ్మేళనం

లింగాల,మేజర్న్యూస్: లింగాల మండలంలోని చిన్న కూడలి పరిధిలోని ఆదివారం సాయంత్రం టీటీడీ కళ్యాణ మండపం నందు లింగాల ఉపమండలంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వెలిదండ్ల మహాత్మా గాంధీ పాఠశాల నుండి కరస్పాండెంట్ హరి ఆధ్వర్యంలో విద్యార్థులచే కోలాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ సమ్మేళనానికి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా భరత మాతకు, సీతారాముల చిత్రపటాలకు పూలమాలవేసి దీపం వెలిగించి నమస్కరించారు. అనంతరం హిందూ ధర్మ పరిరక్షణపై ప్రసంగాలు సాగాయి. ఈ సందర్భంగా వక్తలు హిందూ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను వివరించారు. యువత ధార్మిక విలువలను కాపాడుకోవాలని, సమాజంలో ఐక్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు రిటైర్డ్ ఎంపీడీవో విజయరామరెడ్డి మాట్లాడుతూ, ఈ హిందూ సమ్మేళనంలో ..మిగతా 2పేజీలో

ముద్దనూరులో జగన్ జన్మదిన వేడుకలు



ముద్దనూరు మేజర్న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ముద్దనూరు మండలంలో ఘనంగా జరిగాయి. ఆయన 53 వ జన్మదినం సందర్భంగా ముద్దనూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో, ముద్దనూరు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.అలాగే ముద్దనూరు మండలంలోని కోడిగాన్ల పల్లె సమీపంలో ఉన్న ఏసు అనాథ కరుణాలయంలో కూడా వేడుకలు జరిగాయని. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక కట్ చేసి, బుద్ధిమాంద్య మానసిక అనాథలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అనేకమంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నట్లు ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి వివరించారు

నిండు జీవితానికి రెండే చుక్కలు

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, పిల్లలు పోలియో బారిన పడకుండా ఎక్కడ ఉన్నా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

లింగాల మండలంలో హిందూ సమ్మేళనం

(మొదటి పేజీ తరువాయి)

హిందూ ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక విలువల సంరక్షణ లక్ష్యంగా లింగాల ఉపమండలంలో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి వివిధ గ్రామాల నుంచి హిందూ సంఘాల నాయకులు, భక్తులు, యువత భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు హిందూ ధర్మం శాంతి, సత్యం, సహనం వంటి విలువలను బోధిస్తుందని తెలిపారు. నేటి పరిస్థితుల్లో యువత ధార్మిక సంస్కృతిని అలవర్చుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి హిందూ మన హిందూ సమాజాన్ని కాపాడుకుందాం జైశ్రీరామ్ జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అని ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శశిభూషణ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, పార్నపల్లి తిమ్మానాయుడు, ఆర్ఎస్ఎస్ సిబ్బంది, రమణ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, రఘునాథ్ గుప్తా, విజయ్ కుమార్ రెడ్డి, సోమ్ సుందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రామ కంచి రెడ్డి, పాల్గొన్నారు

జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



చెందుతుందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత భావం ఏర్పడిందన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి హామీలను అమలుపరచకుండా ప్రజల ను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.. కుటుంబ ప్రభుత్వానికి ప్రజల బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉన్నాయన్నారు. జగనన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని వేడుకుంటున్నామన్నారు.

సర్వమత ప్రార్థనలు : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆడిటోరియంలో సర్వ మత ప్రార్థన నిర్వహించారు. కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థన నిర్వహించారు. సర్వమత ప్రార్థనలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి మళ్లీ ఒకసారి ముఖ్యమంత్రి కావాలని వారి ప్రార్థన నిర్వహించారు జగనన్న ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వారందరికీ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని భాకరాపురం ఆడిటోరియంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు రక్తదాన శిబిరాన్ని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ప్రారంభించారు. సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలు అవతారన్నారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. జగనన్న పుట్టినరోజు సందర్భంగా సుమారు 250 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు సందర్భంగా వారిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేరుపేరునా పలకరించి వారికి ధన్యవాదాలు తెలిపారు

రామాలయానికి నగదు వితరణ: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని పులివెందుల పట్టణంలోని భాకరా పురంలో ఉన్న రామాలయానికి 21 వార్డు కౌన్సిలర్ కోడి రమణ 25 వేల రూపాయల నగదును అలాగే పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె పాఠశాలలోని సౌండ్ సిస్టం మైకు 17000 నగదును కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ చేతుల మీదుగా వారికి అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లను వైయస్సార్ అభిమానులు జగనన్న అభిమానులు ఏర్పాటు చేసిన వాటిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాలుగంగాధర్ రెడ్డి వైస్ చైర్మన్ ఆఫీస్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి కౌన్సిలర్ కోడి రమణ ప్రసన్న లక్ష్మీ భార్గవి. రాజశేఖర్ రెడ్డి రసూల్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి నల్లపురెడ్డి పల్లె బలరాం రెడ్డి అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి, కొమ్మదినరసింహారెడ్డి, రాము మల్లేశ్వర్ రెడ్డి రవికుమార్ పులివెందుల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు కార్తీక్ మో ట్నూతలపల్లె వేణు ఎర్రగుడి పాలెం కోళ్ల భాస్కర కృష్ణమూర్తి సూరి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కలమల్ల తొలి తెలుగు శిలాశాసనానికి ప్రపంచ ప్రాచుర్యం తీసుకువస్తాం..!

(మొదటి పేజీ తరువాయి)

పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. తెలుగు భాషను, సాహిత్యం పట్ల అవపోసనం చేసుకునే స్ఫూర్తిని ఇచ్చింది.. తన తండ్రి వెంకయ్య నాయుడే అన్నారు. రాజకీయ విధుల్లో భాగంగా అయిన వెంట నడిచిన ప్రయాణము, ఆయనకు అందించిన సహకరమే.. తన బాషా, సాహిత్య సేవ చేసే అవకాశము కలిగిందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయం, మాతృ బాషను గౌరవించడం వంటి తనా తండ్రి సుగుణాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా గత నాలుగేళ్లుగా తెలుగు భాష విశిష్ట అధ్యయన కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు రెండున్నర లక్ష ఉచిత విద్య సదుపాయాలు, అంతే కాకుండా 6 లక్షల మందికి పైగా ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందంటే సమాజమాలో ఇంకా సేవాభావం, ఆదరణ పరిణాళిస్తుందని గుర్తు చేశారు. జీర్నోవర్ధరణ స్థితిలో ఉన్న కలమల తెలుగు శిలాశాసనం అభివృద్ధికి స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా ప్రాచుర్యం లోకి తీసుకునే అవకాశాన్ని కల్పించిన చానమతి సాహితీ పీఠం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ... సామాజిక సేవకు మారుపేరు అయిన దీపా వెంకట్ గారు.. భారత 13వ ఉపరాష్ట్రపతి గౌ. శ్రీ. ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి తనయ అన్న గుర్తింపు మాత్రమే కాక ఆయన మానసపుత్రిక "స్వర్ణభారత్ ట్రస్ట్" మేనేజింగ్ ట్రస్టీగా సామాజిక సేవలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందరన్నారు. ఎంఏ ఆర్థిక శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించిన ఆమె స్వర్ణభారతి ట్రస్ట్ ద్వారా.. లక్షలాది మందికి విద్యా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. దేశ విదేశ స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్న ఆమే.. మదర్ మదర్ థెరిస్సాకు మరో రూపంగా చెప్పవచ్చున్నారు. సామాజిక, గ్రామీణాభివృద్ధిలో ఎలాంటి రాజకీయ రంగులు లేకుండా నిరాడంబర సేవానిరతితో ముందడుగులేస్తున్న ఆమె ఆశయం స్వర్ణ భారతికి హారతులు అందిస్తోందన్నారు. లిలి అధికార భాషా సంఘం అధ్యక్షులు త్రివిక్రమ్ పూల మాట్లాడుతూ.. తెలుగు భాషా ఔన్నత్యాన్ని, తెలుగు శిలా శాసనాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చే సత్కార్యంలో భాగస్వాములైన స్వర్ణభారతి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ దీపా వెంకట్ గారి సేవలు అమూల్యమైనవన్నారు. అనంతరం.. ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం.. "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. తెలుగు భాష ఔన్నత్యం, తెలుగు భాష తీయదనం, కడప జిల్లా కళా సాహిత్య విశిష్టతను పంచుకున్న స్వర్ణభారతి ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఒక విదేశీయుడు మన రాష్ట్రానికి వచ్చి మాతృ బాషా తెలుగు భాషకు కృషిచేసిన మహోన్నతుడికి శతకోటి అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో అధికార భాషను పరిరక్షించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తనపై ఉంచిన బాధ్యతను 100% అమలయేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో.. జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గారి విగ్రహాన్ని దీపా వెంకట్ గారు పరిశీలించారు. అనంతరం.. సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా.. గ్రంథాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైవియు రిజిస్ట్రార్ పద్మ, వంటేరు శ్రీనివాసులు, పలువురు ప్రముఖులు యోగి వేమన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, భాష, సాహితీవేత్తలు, బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు మండలంలో 97% పల్స్ పోలియో చుక్కలు

ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత, డాక్టర్ షేక్ రోషిణి



దువ్వూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో 97% నమోదయినట్లు వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత, డాక్టర్ రోషిణి లు తెలిపారు. ఆదివారం దువ్వూరు మండలంలోని వివిధ పల్స్ పోలియో బూతులలో వ్యాక్సిన్ వేయిచున్న వైద్యాధికారులు డాక్టర్ హెచ్.సురేష్ బాబు డాక్టర్ పి. హేమలత, డాక్టర్ షేక్ రోషిణి,సిహెచ్ఓ విజయకుమారి హెల్త్ సూపర్వైజర్ రాజగోపాల్, శాంతకుమారి, శివగాంగరాజు, జనార్దన్ రావు,వివిధ పల్స్ పోలియో బూతులలో పాల్గొని సున్నా నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం జరిగినది. ఐరిస్కు ప్రాంతంలో కూడా డాక్టర్లు పాల్గొనడం జరిగినది.కార్యక్రమంలో ఆశాలు ఆరోగ్య కార్యకర్తలు రూటు సూపర్వైజర్లు అందరూ పాల్గొనడం జరిగినది.టార్గెట్ 5663 కి గాను 5503 పిల్లలకు చుక్కలు వేసి 97% వేయడమైనది.

చిన్న సింగన పల్లెలో వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం

దువ్వూరు, మేజర్న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు సందర్భంగా చిన్న సింగనపల్లి గ్రామంలో వైయస్సార్ సిపి నాయకులు ఇరగం రెడ్డి పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ముందుగా వైయస్సార్ విగ్రహం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కూలీలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న పలు పథకాలు, వాటిని వ్యతిరేకంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రచ్చబండ కార్యక్రమంలో తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పద్మనాభ రెడ్డి ,బొమ్ము ఓబులరెడ్డి, అమ్మిరెడ్డి చిన్న నాగిరెడ్డి,ఇరగంరెడ్డి జయనరసింహారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పల్స్ పోలియో విజయవంతం

పోరుమామిళ్ల, మేజర్న్యూస్: పోరుమామిళ్ల మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమాన్ని 8 మంది సూపర్వైజర్లు, 75 పోలియో బూత్‌లు, 300 మంది టీమ్ నెంబర్లు సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వయస్సు గల 6591 మంది పిల్లలు ఉండగా, వారిలో దాదాపు 6130 మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం వైద్యులు మేరీ ఎల్సా, శ్రీవిద్య, జయరాం,కరిష్మా ల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా అదనపు మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి బాబు హాజరై పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిగిలిన చిన్న పిల్లలకు మా సిబ్బంది రేపు ఇంటి ఇంటికి వెళ్లి విచారించి పోలియో చుక్కలు వేస్తారని, పల్స్ పోలియో కార్యక్రమానికి సహకరించిన సిబ్బంది,

16వ డివిజన్‌లో ఘనంగా వైఎస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

చింతకొమ్మదిన్నె, మేజర్న్యూస్: వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కడప నగరంలోని 16వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ నాయకుడు లక్కిరెడ్డి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో చేపట్టారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ లక్ష్మీదేవి, స్థానిక నాయకులు కానుగల సుబ్బరామయ్య, కానుగల శుభశంకర్, బండి రమణ, పసల కుమార్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపీ మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, లక్కిరెడ్డి ఓబుల్ రెడ్డి, కానుగల సుబ్బరామయ్య తదితర నాయకులు,కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా "కాబోయే సీఎం జగన్" అంటూ నినాదాలు మార్మోగాయి. జగన్ బర్త్‌డే సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్లను కొంతమంది స్వార్థపరులు చించి వేయడంతో, పోలీసుల బందోబస్తు మధ్య వేడుకలను కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. పేదల సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు జగన్మోహన్ రెడ్డని పేర్కొన్నారు. విద్య, వ్యవసాయం, వైద్యం, పారిశ్రామిక రంగాలలో అమలు చేసిన సంస్కరణలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి చేసి చూపించారని కొనియాడారు. సంక్షేమ రథసారథిగా, అభివృద్ధి ప్రదాతగా, పేదల పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని

పేర్కొన్నారు. మాట తప్పని, మనసు మార్చుకోని నేతగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మళ్లీ 150 సీట్లతో జగన్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, ఆయనను మరోసారి సీఎం చేయడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్ష నేతగా కూడా నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం నాయకురాళ్లు మనమ్మ, భాగ్యమ్మ, జేరిన, శ్రీదేవి, అంజనమ్మ, చంద్రకళ, రత్నమ్మ, జహనూరు, నాయనోరుపల్లి మస్తాన్, రామచంద్రయ్య కాలనీ హాజీవ్ అలీ, వెంకటసుబ్బయ్య, ఎస్టీ సెల్ నాయకుడు బ్రహ్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వైయస్ జగన్

ఘనంగా జననేత వైయస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు

పోరుమామిళ్ల మేజర్న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినోత్సవ వేడుకలను బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆయన స్వగృహం నుండి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకు వేలాది మంది కార్యకర్తలతో, బాణాసంచా పేలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన కూడా రక్తదానం చేశారు. ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం వేలాదిమంది కార్యకర్తలకు ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో చెప్పిన హామీల ప్రకారం ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలను డి బి టి ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందజేశారన్నారు. ప్రజలకు వారి గ్రామాల్లోనే సేవలు అందించాలని ఉద్దేశంతో సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాడన్నారు. జలయజ్ఞం ద్వారా తాగునీరు సాగునీరు కొరకు ప్రాజెక్టులను పూర్తి చేశారన్నారు. నాడు

నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చిన ఘనత వైయస్ జగన్ దే అన్నారు. ఊపిరి ఉన్నంత వరకు తాను వైయస్సార్ కుటుంబంతోనే ఉంటానన్నారు. తాను పార్టీ మారుతున్నాననే వదంతులను నమ్మవద్దన్నారు. కొందరు దుష్ట శక్తులు ఉండటం వల్ల చిన్న చిన్న కష్టాలు తప్పవని, అవి త్వరలో తీరి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిలు భరోసా ఇచ్చారని, కార్యకర్తలు అధైర్య పడవద్దని, పార్టీ బలోపేతానికి కలసికట్టుగా కృషి చేద్దామన్నారు. 2029 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేల మంది కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలి

జిల్లా లో వున్న పెండింగ్ ప్రాజెక్టు పరిశ్రమలు
సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యాలి

బద్వేల్, మేజర్న్యూస్ : కడప జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను మూతపడిన పరిశ్రమలను కడప ఉక్కు ఫ్యాక్టరి వాటికీ నిధులు కేటాయించక పోతే కూటమి ప్రభుత్వం పై తిరుగు బాటు తప్పదని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాటింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీలలో జిల్లా పరిషత్ హాల్ లో జరిగిన రాష్ట్ర మహాసభలలో జిల్లా సమగ్రబివృద్ధిపై చర్చ జరిగిందని అందులో ముక్యంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ మూత పడిన షుగర్ ఫ్యాక్టరి కడప – బెంగళూరు రైల్వే మార్గం బద్వేల్ నియోజక వర్గంలోని సోమశిల నుండి బద్వేలుకు నీటి పారుదలకై గత టీడీపీ ప్రభుత్వంలో ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన జీవో ను అమలుచెయ్యాలని బకరాపేట –గిద్దలూరు రైల్వే మార్గం బద్వేలు పెద్దచెరువు కలసపాడు దగ్గర వున్న రాచ్చేరువును మినీ రిజర్వాయర్ గా చెయ్యాలని జిల్లాలోని 7 నియోజక వర్గాలల్లో ఆయా నియోజక వర్గాలల్లో దొరుకుతున్న సంపద ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా లోని పులివెందులలో వున్నా మెడికల్ కాలేజీని ప్రైవేటు పరం చెయ్యకుండా ప్రభుత్వమే దానిని నడపాలని జిల్లాలో వున్నా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులకు అనుకూలంగా వసతులు

ఏర్పాటు చెయ్యాలని వారు పేర్కొన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం జగన్ మోహనరెడ్డి కుటుంబ కక్ష సాధింపు కాకుండా జిల్లాలో కూటమి ప్రభుత్వనికి 4 నియోజక వర్గాలు అప్పగించారాని దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాకు నిధులు ఇచ్చి అభివృద్ధి చెయ్యాలని అందుకు కూటమి ప్రభుత్వంలో వున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సిలు కృషి చెయ్యాలని వారు పేర్కొన్నారు .ఈ సమావేశంలో జిల్లాకమిటి సభ్యులు కె, జకరయ్య, సిపిఐ యమ్ యల్ లిబరేషన్ ఏరియా కమిటీ సభ్యులు కె, బాబు ఎమ్, విజయరావు, టి. చంద్రపాల్ సి, నారాయణ, వెంకట రమణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కువైట్‌లో జగనన్న జన్మదిన వేడుకలు

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ వైయస్ జగన్

అట్లూరు వైసిపి యువ నాయకులు గజ్జల నరసారెడ్డి, ఇరగంరెడ్డి భాస్కర్ రెడ్డి

అట్లూరు, మేజర్‌న్యూస్: ఎపి మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు కువైట్ లో వైసీపీ ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ ఎన్నారై విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు అనంతరం ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ ను ఒకరినొకరు తినిపించుకున్నారు అనంతరం ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో 85 మంది స్వచ్ఛందంగా క్యాంపులో పాల్గొని రక్తదానం చేశారు ఆ బ్లడ్ ప్యాకెట్లను కువైట్ సెంట్రల్ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు అనంతరం ఆలూరు సాంబశివరెడ్డి మాట్లాడుతూ జగనన్న పుట్టినరోజును కేక్ కట్ చేసి జరుపుకోవడం కంటే కూడా మనిషి ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరం లాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడమే నిజమైన గౌరవం అన్నారు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి జగనన్న సంతకంతో సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ అందజేసి వారి సేవను గౌరవించారు ఇలాంటి సేవ చేసే వారికి ప్రోత్సాహంగాను సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలను నిరంతరం ఉద్యమం లా కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం అట్లూరు వైసిపి యువ నాయకులు గజ్జల నరసారెడ్డి, ఇరగంరెడ్డి భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమం దేశానికి దిక్సూచిలా మారిందన్నారు దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి విధంగా పాలనను కొనసాగించారని లక్ష 32 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు అందించిన ఘనత కూడా జగనన్నకే దక్కిందన్నారు రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడికి వైద్యం అందించాలి పేద బిడ్డలు మెడిసిన్ చదవాలనే ఉద్దేశంతో 17 మెడికల్ కాలేజీ లను తీసుకొచ్చారని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో ఆ కాలేజీలను ప్రైవేటుకు వ్యక్తులకు అప్పగించడం పేద పిల్లలకు మెడిసిన్ చదువును దూరం చేసే దిశగా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు జగనన్నను గెలిపించుకోనందుకు ప్రజలు బాధపడుతున్నారని జగనన్న చేసిన మంచి, సంక్షేమ పథకాలు గురించి ఇవాల్టికి కూడా ప్రతి ఇంటిలో చర్చ జరుగుతోందన్నారు ఎన్నికలు ఎప్పుడు జరిగినా వచ్చేది వైసిపి ప్రభుత్వమేనన్నారు జగనన్నకు భగవంతుడు దీర్ఘాయుష్మును, సంపూర్ణ ఆరోగ్యం, సుఖశాంతులను అందించాలని నిండు నూరేళ్లతో రాష్ట్ర ప్రజలకు ప్రజాసేవ చేయాలని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలోగల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఎలియాస్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలి రెడ్డి, అట్లూరు వైసిపి యువ నాయకులు గజ్జల నరసారెడ్డి ఇరగం రెడ్డి భాస్కర్ రెడ్డి, కో-కన్వీనర్లు, అడ్వైజర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

లింగాలలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి సమీపంలో వైఎస్ఆర్సిపి యువ నాయకుడు అలవలపాటి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీలోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వైయస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మళ్లీ 2029 లో ముఖ్యమంత్రి అవుతాడని వారు అన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

చెన్నూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాలలో వైసీపీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు కేకులు కట్ చేసి పార్టీ అభిమానులు,కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల పెన్నిధి,రైతు బాంధవుడు,దూరద ృష్టి గల నాయకుడని కొనియాడారు. విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన,వసతి దీవెన వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు.అన్ని రంగాలలో అభివ ృద్ధికి చేయూతనిచ్చి రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిన ప్రగతి రథసారథిగా ఆయన నిలిచారని అన్నారు. మండలంలోని ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని,రాబోయే 2029 ఎన్నికల్లో సత్తా చాటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని,కమలాపురం ఎమ్మెల్యేగా నరేన్ రామాంజుల రెడ్డిని గెలిపించుకునే దిశగా సమిష్టిగా పనిచేద్దామని పార్టీ శ్రేణులు సంకల్పం వ్యక్తం చేశారు.

కర్ణ పాపయ్య పల్లె సమీపాన రెండు ఆటోలు ఢీ

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని కర్ణ పాపయ్య పల్లె గ్రామ సమీపంలో రెండు ఆటోలు ఢీ కొట్టుకున్నాయి. వివరాల్లోకి వెళితే పులివెందుల గ్రామానికి చెందిన మునిపీరా, పచ్చి చెనక్కాయలు తెచ్చుకుని వ్యాపారం చేసుకునే వ్యక్తి వృత్తి రీత్యా అనంతపురం నుండి ఆటోలో చెనిక్కాయలు ఎత్తుకొని వస్తుండగా అదే సమయంలో పులివెందుల నుండి రంగినేపల్లి గ్రామానికి చెందిన రామాంజి అనే అతను తన గ్రామానికి వెళుతుండగా కర్ణ పాపయ్య పల్లె గ్రామ సమీపంలో రెండు ఆటోలు గుద్దుకొని రంగినేపల్లి రామాంజి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను గుద్దేశాడు చెనక్కాయలు వ్యాపారం చేస్తున్న వ్యక్తి మునిపిరాకు కంటికి తీవ్రంగా గాయాలు కాగా రంగినేపల్లి రామాంజి యాక్సిడెంట్ చేసి ఆటో వదిలి పారిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. మునిపిరాను హటావోటిన వైద్యం కోసం:పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలియో రహిత సమాజం కావాలంటే మనందరి బాధ్యత..!

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేల్ మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోపోలియో రహిత సమాజం కావాలంటే తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న 'పల్స్ పోలియో' కార్యక్రమంలో భాగంగా, బద్వేల్ పట్టణంలోని గుంతపల్లె క్రాస్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సందర్శించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు చుక్కలు చిన్నారులకు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజం నిర్మించుకోవచ్చు అన్నారు, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లుబద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగల్ రెడ్డి ఆశా వర్కర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు చిన్నారుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకున్నారు.

జగన్ జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు

అనాధలకు దుప్పట్లు పంపిణీ

వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇస్మాయిల్

కమలాపురం, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, వైయస్ ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కమ లాపురంలో వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా రోడ్లపై అనాధలుగా జీవిస్తున్న అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటారు, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు, అలాగే స్థానిక దర్గా ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పలువురు పేదలకు భోజనం అందజేశారు, ఈ సందర్భంగా షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజల నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అన్నారు, ఆయన ఆశయాలకు అనుగుణంగా పేదలు, అనాధలకు సేవ చేయడమే మా పార్టీ లక్ష్యం అని జగన్ పుట్టినరోజును సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు, జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న ఇస్మాయిల్‌కు మంచి పేరు రావడంతో పాటు వైయస్ఆర్‌సీపీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతోందని చెప్పుకొస్తున్న కార్యకర్తలు, నిరంతరం జగన్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో ఉంటామని అన్నారు..

జగనన్న జన్మదిన సంబరాలు

రాచమల్లుఆధ్వర్యంలో బాణా వైద్య సేవలు

రాజుపాళెం,మేజర్‌న్యూస్: వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు కొర్రపాడు గ్రామంలోని కొండారెడ్డిపబ్లిక్ స్కూల్ ఆవరణంలో వైసిపి మండల అధ్యక్షులుబాణా వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం వైద్య శిబిరాన్ని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సందర్శించారు జగనన్న జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై కొండారెడ్డిని అభినందించారు రక్తదానం చేస్తున్న యువకులను పలకరించి వైద్య శిబిరాన్ని పరిశీలించారు వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు ప్రొద్దుటూరు లోని హెలిస్టిక్ వైద్య బృందం సిబ్బంది ప్రజలకు గుండె సంబంధిత జనరల్ ఆర్థోపెడిక్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి ఆప్కాబ్ మాజీ చైర్మన్ మల్లెల ఝాన్సీ మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి వైసిపి పంచాయతిరాజ్ విభాగం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డిగోపాయ పల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ చైర్మన్ ఉమర్ వీరభద్రారెడ్డి ఇంద్రసేనారెడ్డి తిరుమలరెడ్డి రామానాయుడు తోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో బాగంగా పట్టణంలోని అరవింద ఆశ్రమంలో ఆయన పాల్గొని నిండు జీవితానికి రెండు చుక్కలు 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి తల్లి పోలియో చుక్కలు తప్పక వేయించి వారి బంగారు భవిష్యత్తు ను కాపాడాలన్నారు. పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, శివాలయం చైర్మన్ నారాయణరెడ్డి, మునిసిపల్ కమీషనర్ రవిచంద్ర రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా, వైద్యధికారులు డాక్టర్ నజీర్, డాక్టర్ నల్లబల్లి హిమబిందు, డిహెచ్ఈఓ వెంకటేశ్వర్లు, రూట్ సూపర్ వైజర్ ఎంవి సుబ్బారెడ్డి, బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన హిందూ సమ్మేళనం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ దేశ వ్యాప్తంగా ప్రతి బస్తీలో హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణం లోని బొల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సభకు సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో హిందుత్వం గురించి హిందువు జీవన విధానం గురించి వక్తలు వివరించారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత సదాపేన ప్రముఖ్ ఓలేటి సత్య నారాయణ, వేదాంత గీత శివం ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అభినవ శంకరానంద స్వామీజీ, శివ దర్శనానంద స్పిరిచువల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పూజ్య స్వామినీ శివదర్శనాంద సరస్వతీ మాతాజీ వారి దివ్య సందేశాలను అందించారు.ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు మరియు హిందూ సమ్మేళన సమితి సమన్వయ కర్త డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి హిందూ ధర్మం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే కోలాటం, హిందూ సంస్కృతికి సంభవించిన వేషధారణలు, భక్తి గీతాలు మరియు శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ఆర్ ఎస్ ఎస్ నాయకులు, హిందూ సమ్మేళన సమితి నిర్వాహకులు , హిందువులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

చిన్నారులకు పోలియో వేసిన బిజెపి సీనియర్ నాయకులు కత్తి ప్రతాపరెడ్డి

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల పట్టణంలోని పల్స్ పోలియో కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కత్తి ప్రతాపరెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక పట్టణంలో సుమారు 32 కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కత్తి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు. నిండు నూరేళ్లు జీవితానికి రెండు పోలియో చుక్కలు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడపలో వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహణ

కడప మేజర్‌న్యూస్: కడప నగరంలోని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహభరితంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా భారత జాతీయ వాలీబాల్ జట్టు మాజీ క్రీడాకారుడు,బి. ఏ. రవి కుమార్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ హెడ్ కోచ్ పి. మధుసూదన్ రెడ్డి, చీఫ్ హాజరై కార్యక్రమానికి విశేష శోభను చేకూర్చారు. చీఫ్ గెస్టుల సమక్షంలో జాతీయ జెండా,పాఠశాల జెండా, క్రీడా జెండాలను ఆవిష్కరించి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఎన్‌సీసీ, స్కూల్ క్యాబినెట్, నాలుగు హౌస్‌ల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన మార్చ్ పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ప్రమాణ స్వీకారం,క్రీడాజ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 100 మీటర్ల పరుగులు, 4×100 మీటర్ల రిలే రేసులు, టగ్ ఆఫ్ వార్ పోటీలు,అలాగే టైక్వాండో, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చీఫ్ గెస్టులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, అంకిత భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ సింగ్ మాట్లాడుతూ

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే పాఠశాల లక్ష్యమని, అందులో భాగంగా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానాచార్యులు శ్రీనివాసమూర్తి, రిజిస్టర్ రహమతుల్లా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

రచయిత, చరిత్రకారుడుబొమ్మిశెట్టి రమేష్‌కు ఘన సన్మానం



మైదుకూరు, మేజర్‌న్యూస్: కడప పట్టణం ఎర్రముక్కపల్లిలోని సిపి బ్రౌన్ గ్రంథాలయంలో కలమల్ల శాసన ప్రతిరూప ఆవిష్కరణలో ఆదివారం మైదుకూరుకు చెందిన రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్‌ను స్వర్ణభారతి ట్రస్ట్ చైర్ పర్సన్ దీపావెంకట్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జానమద్ది సాహితీ పీఠం నిర్వాహకులు జానమద్ది విజయభాస్కర్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమ రావు, యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ బెల్లంకొండ రాజశేఖర్, సంచాలకురాలు ప్రొఫెసర్ పార్వతి, ఎరికల్ ముత్తురాజు వంశ వారసులు పివిఎల్ఎన్ రాజు , సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్, పూర్వ అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి

కడప రూరల్, మేజర్‌న్యూస్:క్రిస్మస్ 2025 పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్సార్ మిట్ట యూత్, మాసాపేట ఆధ్వర్యంలో కడప పోలీస్ గ్రౌండ్స్ వేదికగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది. ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్టుకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ఆదివారం ఆయన నివాసంలో బహుమతి ప్రదానం చేశారు. క్రీడాకారులను, యువతను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో శ్రీనివాసరెడ్డి విజేతలకు తన సొంత నిధుల నుండి నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన కడప అమ్మాయి ఉమెన్స్ వరల్డ్ కప్ లో పాల్గొని మన జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు.

జగన్ ముఖ్యమంత్రి కావాలని శ్రీశ్రీశ్రీ మహాకాళి అంకాలమ్మ తల్లికి రెడ్యం సోదరులు పూజలు

ఖాజీపేట మేజర్‌న్యూస్: మాట తప్పని.. మడమ తిప్పని దీశాలి, ఇచ్చిన మాట కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమైన మహోన్నతుడు వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్య మంత్రిని చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా, సంసిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం, బద్వేలు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి స్పష్టం చేశారు. వైయస్ జగన్ 53వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ఖాజీపేట మండలం, ములపాకు రోడ్డులోని అనాథ, వృద్ధాశ్రమంలో ముందుగా జగన్ పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి వైసీపీ

శ్రేణులకు, ప్రజలకు, వృద్ధులకు, అనాథలకు పంచిపెట్టారు. అనంతరం అనాథలకు, వృద్ధులకు తన సోదరుడు వైఎస్ఆర్సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం... దుం పలగట్టు శ్రీశ్రీశ్రీ మహాకాళి అంకాలమ్మ దేవత వద్ద జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని... జగన్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ రెడ్య%శీ% సోదరులు ఆధ్వర్యంలో జగన్ 53వ పుట్టినరోజు సందర్భంగా 53 టెంకాయలను కొట్టి, పూజలు నిర్వహించారు. అనంతరం...రెడ్య%శీ% ప్రసంగిస్తూ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చెప్పిన వాగ్దానాలను 100కి 98 శాతం అమలుపరిచారని, అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు దూసుకెళ్లిందని, వ్యవసాయాన్ని జగన్ పండుగ చేశారని, సంక్షేమాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారని... దాంతో తిరిగి జగన్ ను ముఖ్యమంత్రిని చేసేందుకు చావో, రేవో అనే రీతిలో పోరాటాలు చేసేందుకు ప్రజలు, వైఎస్ఆర్సిపి శ్రేణులు సిద్ధమయ్యారని, సంసిద్ధంగా ఉన్నారని ఆయన విస్పష్టంగా ప్రకటించారు. జగన్ లాంటి నేతను ముఖ్యమంత్రి చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, నారా చంద్రబాబు నాయుడు లాంటి నేతను గద్దెదించకపోతే రాష్ట్రానికి అధోగతేనని ఈ సందర్భంగా రెడ్య%శీ% హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా డాక్టర్స్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ములపాకు పవన్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి ముత్తూరు వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్. ఖాజీపేట జడ్పిటిసి భర్త గంగాధర్, వైఎస్ఆర్సిపి నేతలు మల్లె ఓబయ్య యాదవ్, మల్లెం వెంకటరామిరెడ్డి, రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి,ఏనుగు గోపాల్ రెడ్డి, మద్దిక నాగేశ్వర్ రెడ్డి,భూమయ్యపల్లె రామకృష?రెడ్డి, పుల్లలచెరువు భాస్కర్ రెడ్డి, పాలకొలను మధుసూదన్ రెడ్డి, పాలకొలను రాజశేఖర్ రెడ్డి, కాటయ్య గారు నాగ సుబ్బా ండ్డి, రెడ్డి భయపరెడ్డి, సానేపల్లి సుబ్బారెడ్డి, చాట్ల భాస్కర్, చాట్ల గంగరాజు, అప్పనపల్లి జయరాజు, పోతుగంటి చిన్న దస్తగిరి, రెడ్యం నారాయణరెడ్డి, చింతకుంట భాష, చింతకుంట అబూబకర్, దూదేకుల సుబ్బన్న, బీచెర్ల తులసి రెడ్డి, పత్తి సుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి కుళాయి రెడ్డి, పాలగిరి వెంకటసుబ్బారెడ్డి, చాగం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, తవ్వ సుబ్బారెడ్డి, తప్పేట కృష్ణారెడ్డి, రెడ్యం శ్రీకాంత్ రెడ్డి, మునెల్లి సుబ్బరాయుడు, మునెల్లి వెంకటసుబ్బయ్య, తుమ్మల రామసుబ్బారెడ్డి, బండి బబ్లు, తుమ్మల రామకృ ష్ణారెడ్డి, గాలివీటి చేన్నారెడ్డి, రెడ్యం అభిలాష్ రెడ్డి, ఇండ్ల సిద్ధార్థ రెడ్డి, ఎంద్రా రామచంద్ర రెడ్డి, గాలివీటి రామ్మోహన్ రెడ్డి, సానా చిన్న, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి,రెడ్య& వెంకటసుబ్బారెడ్డి, పత్తి పుల్లారెడ్డి, కల్లూరు మల్లికార్జున, కొత్తపల్లె శివారెడ్డి, మునెల్లి వెంకటరమణ, దుర్గం హేమంత్, గంగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి చరణ్ రెడ్డిలతోపాటు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54 పుట్టినరోజు సందర్భంగా పులివెందుల పట్టణంలోని ఎర్రగుడి పల్లె లో కోళ్ల భాస్కర్ కృష్ణమూర్తి సూరి ల ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వర ప్రసాద్ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతూర్ రసూల్%శ్రీ% లు పాల్గొని కేక్ కటింగ్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే అది జగనన్నతోనే సాధ్యమన్నారు కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారన్నారు వైఎస్ జగన్మోహన్ రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవ డానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా అష్టైశ్వర్యా లతో ఉండాలని దేవుని కోరుకున్నారు అనంతరం ఎర్రగుడిపల్లిలోని రాములు దేవాలయం వద్ద కోళ్ల భాస్కర్ కృష్ణమూర్తి సూరి ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎర్రగుడిపల్లి ప్రజలకు కేక్ పంపిణీ చేశారు పిల్లలంతా జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్ర మంలో కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కుమార్ కుల్లయప్ప ఎర్రగుడిపల్లి ప్రజలు పాల్గొన్నారు.

మానవసేవే మాధవ సేవ

అనాధ మహిళ కు 'సహాయం చేసి 'మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు. జీ.వి. చంద్రశేఖర్ ఆచారి

కాశినాయన మేజర్‌న్యూస్ : కాశినా యన మండలం నర్సాపురం గ్రామానికి చెందిన పబ్బతి జ్ఞానమ్మ కు భర్త ,పిల్లలు ఎవరూ లేని అనాధ మహిళ.. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి పబ్బతి జ్ఞానమ్మ ది. ఈమె నర్సాపురం హిందుస్థాన్ పబ్లిక్ స్కూల్లో స్వీపర్ గా పనిచేస్తుంది. ఇటీవల ఈమె కిందపడి మోకాలు చిప్పదెబ్బ తినడం జరిగింది. మంచానికి పరిమితం కావడం జరి గింది. ఈమెకు నా అనే వారు ఎవరు లేరు.ఈ విషయం తెలుసుకున్న మూల పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన జీవి చంద్రశేఖర ఆచారి ఆమె కు సహాయం చేయాలని సంకల్పించుకున్నాడు. మానవసేవయే మాధవసేవ అన్న రీతిలో వెంటనే తోటి స్నేహితులతో కలిసి ఆరు వేల రూపాయల నిత్యవ సర సరుకులు, బట్టలు, దుప్పట్లు అదేవిధంగా మూలపల్లి పాఠశాల ప్రధానో పాధ్యాయుడైన జీ.వి. చంద్రశేఖర ఆచారి తనవంతు సహాయంగా ఆరు వేల రూపాయలను పబ్బతి జ్ఞానమ్మకు సహాయం చేయడం జరిగింది. ఎవరులేని ఇలాంటి అనాధ మహిళకు సహాయం చేయడం నిజంగా దేవుడు నాకు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించినట్లు మూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలపడం జరిగింది. అనాధ మహిళకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి న మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మరేవరైనా దాతలు ముందుకొచ్చి అనాధ మహిళకు సహాయం చేయాలని మూలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన జి.పి .చంద్రశేఖర ఆచారి కోరడం జరిగింది.

పుట్టిన బిడ్డలకు రెండు పోలియో చుక్కలు -నిండు నూరేళ్లు జీవితం

పులివెందుల మేజర్‌న్యూస్: పోలియో రహిత సమాజ లక్ష్యంగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలి యో కార్యక్రమంలో భాగం గా పులివెందుల పట్టణం లోని సీయోను పురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వైద్య సిబ్బంది హెల్ సెక్రటరీ చంద్రకళావతి ఆశా కార్యకర్త ప్రమీల అంగన్వాడి సిబ్బంది కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అంగన్వాడి సిబ్బంది ఆశా కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాశినాయన మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి

కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలంలోని తాసిల్దార్ కార్యాలయం నందు డిసెంబర్ 22వ తేదీ సోమవారం బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ అధ్యక్షతన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక జరుగుతుందని, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రా రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఉన్న టిడిపి పం చాయతీ నాయకులకు, కార్యకర్తలకు, తెలియ పరచాలని అన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా గ్రామ పంచాయతీ నాయకులు వచ్చి అడిగి వాటిని వెంటనే పరిష్కరించుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాశినాయన మండలం ప్రజలకు తెలియజేశారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఎ.ఆర్ అదనపు ఎస్పీ రమణయ్య పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సంక్షేమ అస్పత్రిలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎ.ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ 0-5 సంవ త్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం అని, పోలి యో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శివరాముడు, అస్పత్రి వైద్యురాలు డా. రేష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

దువ్వూరు, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన దువ్వూరులోని వైయస్సార్ సర్కిల్ నందు పెద్ద కేక్ కట్ చేసి వైఎస్ ఆర్సిపి అభిమానులకు కార్యకర్తలకు ప్రజలకుస్వీట్లు పంచిపెట్టారు. ముందు గా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డిలు మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమ దార్శకుడు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, స్వాప్నినికుడు, రైతు బాంధవుడు, రాష్ట్ర ఆడపడుచులకు అండగా నిలిచి అన్నా అంటే అనురాగం తో, అన్ని రంగాలలో చేయూతనిచ్చి విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాలు కల్పించి రాష్ట్ర ప్రజల గుండెల్లో తనదైన శైలిలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ప్రగతి రథసారథి,మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. మండలంలోని వైఎస్ఆర్సిపి ప్రతి కార్యకర్త, ఇష్టపడి, కష్టపడి పార్టీ ఉన్నతికి పాటుపడాలని రాబోవు 2029 ఎలక్షన్లలో తమ సత్తా చాటి వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇరగంరెడ్డి విజయ గోపాల్ రెడ్డి, నారుపల్లె అంకిరెడ్డి, బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి, వివి స్వామి, చిరాకి భాష, గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దండు చెన్నరాయుడు, తుమ్మల మస్తాన్ రెడ్డి,ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి,కొట్టె మురళి రాయల్, రాఘవేంద్ర రాయల్, హెూహబ్,సి.నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఖేలో ఇండియా అస్మితా లీక్ పోటీలు విజయవంతం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో అండర్ 14, 16 బాలికలకు జిల్లాస్థాయి ఖేలో ఇండియా లీగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలు మరియు కరపత్రాలు అందించబడ్డాయి. ఈ క్రీడలకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మార్తల సుధాకర్ రెడ్డి విచ్చేశారు. క్రీడాకారుల ఉద్దేశించి ఈ ఖేలోఇండియా లీగ్ మంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మంచి అవకాశం అని చెప్పారు. ముగింపు సభలో జిల్లా సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు మరెన్నో జరపాలని ఆశిస్తున్నామని దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గల క్రీడా ప్రతిభను వెలికి తీస్తామన్నారు. ఈ క్రీడలకు గుంటూరు జిల్లాకు చెందిన కె రాజా లెవెల్ 1 కోచ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్‌గా వ్యవహరించారు. ఈ క్రీడల నిర్వహ ణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ భాష, రమణయ్య, షేక్ బాబు, సుబ్బయ్య, లక్ష్మి, రాఘవ, సతీష్ రెడ్డి , సంజీవ్, బి భాష, ఖాదర్ రెడ్డి సీని యర్ క్రీడాకారులు రఫీ సహకరించారని వారందరికీ నిర్వాహకులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, ఆహ్మర్ భాష ధన్యవాదాలు తెలిపారు.

ఎసి. దస్తగిర్ సాహెబ్ 10 వ వర్ధంతి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక నడింపల్లి లోని ఎస్.బి. మెమోరియల్ హైస్కూల్లో ఆదివారం శత వసంతాలు నిండిన సాహిత్య సేవాభిలాషులు ఎస్.దస్తగిర్ సాహెబ్ 10 వ వర్ధంతి సభలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, రిటైర్డ్ జిల్లా జడ్జి ఎస్.మహమ్మద్ ఇస్మాయిల్, మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజుపాలెం మండల అధ్యక్షుడు క వ్రిషా?రెడ్డి, గౌతమ్ విద్యా సంస్థల అధినేత సుధీర్ నాయుడు, ఎస్సారైటీ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ బసిరెడ్డి కళ్యాణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 వ పుట్టినరోజు సందర్భంగా పోరుమామిళ్ల పట్టణం మూడో సచివాలయం పరిధిలో జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు మరియు సచివాలయ కమిటీ అధ్యక్షుడు రాజీవ్ బాషా ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్సీ కుమారుడు దేవసాని గోపీనాథ్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేసి, తన చేతుల మీదుగా కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజల సమస్యలను తెలుసుకునే ఉద్దేశంతో "జగనన్నకు చెబుదాం" అనే రచ్చబండ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బాలయ్య పల్లె ఎస్సీ కాలనీ ప్రజలకు స్మశాన భూమిని ఏర్పాటు చేయండి

కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలంలోని బాలాయపల్లె హరిజనవాడలో ఉన్న ప్రజలకు చనిపోయిన శవాలకు భూస్థాపితం చేసేందుకు స్థలం , మరియు అక్కడ కాలకృత్యాలు తీర్చుకునేందుకు మౌలిక వసతులైన నీరు ప్రహరీ గోడ లేక ఇక్కడ మరణించిన వారిని పురాతన నుండి వాగులో పూడ్చుకుంటూ కార్యక్రమాలు కూడా వాగులోనే చేసుకుంటూ పోతున్నారు. ఈ విషయం గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి తెలుసు అయితే ఇక్కడ రాజకీయ ప్రాబల్యం ఎక్కువగా ఉండటం వల్ల ఏమి అడిగినా ఇబ్బందులు వస్తాయి ఏమో అని భయంతో ఎవరికీ చెప్పుకోలేని స్థితి. ఈ విషయంపై సూర్య ప్రతినిధి గత 20 రోజులు క్రితం కలెక్టర్ గారికి పత్రిక రూపంలో విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదు. అయితే ప్రస్తుతం ప్రజల వద్దకే పరిపాలన సమస్యల పరిష్కారం అనే భాగంలో ఈ గ్రామస్తుల బాధలు తీరుతాయో లేదో వేచి చూడాలి.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతమంది ప్రజాప్రతినిధులు వచ్చిన బాలాయపల్లె ఎస్సీ కాలనీ సమస్యలను తీర్చే వారు లేరు. ఈ విషయంపై నేడు జరిగే ఆర్డిఓ ప్రజా సమస్యల పరిష్కార సదస్సులో గ్రామస్తులు పాల్గొని గ్రామానికి కావలసిన అభివృద్ధిని గురించి మాట్లాడాలని గ్రామ పెద్ద, ముండ్లపాటి రాబర్ట్ ,కందుల. రవికుమార్ ,మరియు గ్రామ అభివృద్ధి కమిటీ యువకులు, మహిళలు తెలిపారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం- రోటరీ క్లబ్

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక గాంధీరోడ్డు లోని రోటరీ కంటి ఆసుపత్రి ఆవరణంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి రోటరీ ట్రస్ట్ సెక్రెటరీ బేపారి జాకీర్ అహ్మద్ జాయింట్ సెక్రెటరీ బాల సూర్య రావులు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని ఆవిష్కరించుట ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని తద్వారా విద్యాభివృద్ధి సామాజిక అభివృద్ధి ఆర్థిక పురోగతి సాధించుటకు మెండుగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో చుక్కలు ఆరోగ్య శాఖ సమన్వయంతో రోటరీ క్లబ్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇంతటి మహత్తరమైన సేవా కార్యక్రమంలో భాగస్వాములమై చిన్నారుల ఆరోగ్యమే భవ్య సమాజ నిర్మాణానికి పునాదిగా భావించి చేపట్టిన పోలియో చుక్కల పంపిణీ ఆదర్శనీయమన్నారు. రోటరీ కంటి ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన కేంద్రంలో 100 మంది పైగా 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిబిఐకి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగార్జున, ఆశ వర్కర్లు కే.లక్ష్మీదేవి కే.శైలజ బీ రమణమ్మ బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ గంగిరెడ్డి

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని రామన్నతలపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏడుగురి గంగిరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం బెంగళూరులోని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గంగిరెడ్డి మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడని, రైతుల పక్షాన నిలిచే రైతు బంధువుగా గుర్తింపు పొందారని ఆయన అన్నారు. అలాగే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచే ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపు పొందాడని ఆయన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.

ఎర్రగుంట్లలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

-మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు.. -కౌన్సిలర్ తుంగ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం

-రాజారెడ్డి ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మనసున్న మహామనిషి మన అందరి అభిమాన నాయకుడు వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరకాలం వర్ధిల్లాలని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టరు మూలె సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు అభిమానులతో కలిసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం ఉన్న నేతగా జగన్ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందని అన్నారు. జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని అన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ..

వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎర్రి రాజారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని రైల్వే గేట్ వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని అనాధ వృద్ధులకు, నిరాశ్రయులకు పండ్లు పంపిణీ చేశారు.

కౌన్సిలర్ తుంగ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పాలభిషేకం..

స్థానిక పట్టణ పరిధిలో నాలుగు రోడ్ల కూడలిలో కౌన్సిలర్ తుంగ వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి చాలా విశేషం నిర్వహించారు. జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యలతోపాటు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కు చెన్న కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

త్యాగాలతో పునీతనమైన పార్టీ సిపిఐ

పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఐ.

శత వార్షికోత్సవ వారోత్సవాల సిపిఐ జెండా ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

కడప సిటీ, మేజర్‌న్యూస్: దేశ రాజకీయాలలో కమ్యూనిస్టు ఉద్యమం నిర్వహించిన పాత్ర గర్వించదగినదని, దోపిడీ ఉన్నంతవరకు మరో వందేళ్ల యిన కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వందేళ్ళ వార్షికోత్సవ వారోత్సవాలు కడప నగరం మృత్యుంజయ కుంటలో ప్రారంభమైనాయి. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సిపిఐ జెండా ఆవిష్కరణ చేపట్టారు. సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవ కేక్‌ను సీనియర్ నాయకులు జయరామయ్య కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ 1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ సిపిఐ నేనన్నా రు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సిపిఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారన్నారు. రాష్ట్ర విభజన హామీలను, నిధుల కేటాయింపులను, సెయిల్ ప్రభుత్వ రంగ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు మోడీ ప్రభుత్వం మోకాలడ్డడం రాష్ట్రంలోని ప్రభుత్వాలు వంత పాడటం దారుణమన్నారు. రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్ రోజురోజుకు ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా మారిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవ ప్రజా ప్రస్థానం స్ఫూర్తితో పాలకులనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు ప్రజలు సమాయత్తం కావాలన్నారు. 2026 జనవరి 18న ఖమ్మంలో జరిగే జాతీయస్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సిపిఐ వందేళ్ళ వేడుక సందర్భంగా సీనియర్ నాయకులు జయరామయ్యను శాలువా కప్పి పూలదండ వేసి కమ్యూనిస్టు పార్టీకి చేసిన వారి సేవలను గుర్తు చేసుకుంటూ సన్మానించారు.సిపిఐ మృత్యుంజయ కుంట శాఖ కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, సహాయ కార్యదర్శి శంకర్ నాయక్, నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, సుబ్బరాయుడు, భీమరాజు, గడ్డం శీను, చంద్ర, శివతేజ,భాగ్యమ్మ, పెంచలమ్మ, మల్లీశ్వరి, వెంకటమ్మ, రాకేష్, పాండువర్మ, ఉమాదేవి, జయలక్ష్మి, గంగమ్మ, లక్ష్మీదేవి, సుకన్య, రాజమ్మ. తదితరులు పాల్గొన్నారు

బి.సి గర్ల్స్ హాస్టల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్.ఐ సుభహాన్

కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బి.సి గర్ల్స్ హాస్టలును ఎస్.ఐ సుభహాన్ సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ఎప్పై మాట్లాడుతూ, స్కూల్, కాలేజ్, హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. హాస్టల్లో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్‌కు సూచనలు చేశారు. అదేవిధంగా, విద్యార్థులలో అవగాహన పెంచే ఉద్దేశంతో బాల్య వివాహ నివారణ, మహిళా భద్రత, 'శక్తి' యాప్ విని యోగం, అత్యవసర సేవలైన డయల్ 112, 1090 మహిళా హెల్ప్ లైన్ గురించి ప్రత్యేక అవగాహన కల్పించారు.పోలీసు శాఖ విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎస్ఐ విద్యార్థులకు తెలిపాడు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

జనసేన నేత దాసరి రవిశంకర్

వేంపల్లె మేజర్‌న్యూస్: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని, అందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఉందని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు వేయిద్దామని, భావితరాన్ని నిలబెడుదామన్నారు. పిల్లల ఆరోగ్య రక్షణకు, అంగ వైకల్య నిర్మూలనకు పోలియో చుక్కలు అవసరమన్నారు. అలాగే పోలియో చుక్కలు వేయించలేక పోతే ఈనెల 22,23 తేదిల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు వివరించారు

జగన్ జన్మదినాన్ని ఘనంగా జరిపిన వైసీపీ శ్రేణులు

వల్లూరులో కేక్ కటింగ్ – ఏపీఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి

వల్లూరు, మేజర్న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వల్లూరు మండల పరిధిలోని గణేష్పురంలో ఆదివారం వైయస్ఆర్సీపీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు, గ్రామంలోని బ్యాంకు సమీపంలో వైసీపీ నాయకుడు గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి హాజరై వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు, ఈ సంద ర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిం చిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన ఆశయాలను ముందుకు తీసుకె ళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు, జగన్ జన్మదినాన్ని ఇలా ఐక్యతతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు, ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో గోటూరు ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, గండ్లూరు నాగ సుబ్బారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, బాలచంద్ర, ప్రవీణ్, సుబ్బరాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి తదితర వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

పోలియో రహిత సమాజ లక్ష్యం

– పుట్టిన బిడ్డలకు రెండు పోలియో చుక్కలు అమృతంతో సమానం – శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్



దువ్వూరు, మేజర్న్యూస్ : పోలియో రహిత సమాజ లక్ష్యంగా పనిచేయా లని, పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వారికి అమృతంతో సమానమని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన దువ్వూరు లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. దువ్వూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని, చింతకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ సందర్శించారు. ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ హేమలత, డాక్టర్ షేక్ రోషిణి ఇతర వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు ఎమ్మెల్యే వేశారు. రాబోయే తరాలను పోలియో రహితంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం దువ్వూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం, సుమారు 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిం చనున్న పబ్లిక్ టాయిలెట్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పట్టణ పరిశు భ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మీర్జాఖాన్ పల్లి గ్రామంలో పర్యటించి, 25 లక్షల రూపాయల భారీ కేటాయింపుతో నిర్మించనున్న స్మశాన వాటిక (రుద్రభూమి) పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమ ణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి ఇంచార్జ్ పాపినేని రాంబాబు, సహకార సొసైటీ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి,టిడిపి నాయకులు పొలిమేర రవీంద్రారెడ్డి, సురేష్ యాదవ్ , కారపురెడ్డి సంజీవరెడ్డి, అందె శ్రీనివాసు లు,శెట్టి నాగరాజు, పి. ప్రతాప్ నాయుడు,జే. ఆశీర్వాదం, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు,గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి,అధికారులు, టిడిపి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రథసారథి వైఎస్ జగన్

– వైఎస్ఆర్ గెస్ట్ హౌస్ లో శ్రేణుల మధ్య జన్మదిన వేడుకలు – భారీ కేక్‌లు, దుస్తులు, అన్నదానం

వేంపల్లె, మేజర్న్యూస్: సంక్షేమ పథకాల రథసారథి మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ ఆర్సీపి వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వేంపల్లె ఎక్స్ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివా సులు అన్నారు. సోమవారం మాజీ సిఎం వైఎస్ జగన్ 53వ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనం గా నిర్వహించారు. స్థానిక వైఎస్ ఆర్ గెస్ట్ హౌస్‌లో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సహకారంతో స్థానిక గ్రామ పంచాయ తీలో పనిచేస్తున్న వివిధ కార్మిక సిబ్బందికి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికీ ఎక్స్ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా చీరలు, బట్టలు, స్వీట్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఎంపిటిసిలు హబిబుల్లా(ఎంహెచ్), పద్మా జయలక్ష్మీదేవి, రాజ్ కుమార్, భారతి ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి, వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మిగాయిత్రీ, వైఎస్ఆర్సీపి మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, సీనియర్ నేత రామచంద్రారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మైనార్టీ కన్వీనర్ షేక్షావలి, గండి దేవస్థానం మాజీ చైర్మన్ రాఘవయ్య, కార్మిక విభాగం అధ్యక్షుడు బాలాజీ, ఎస్సీ నాయకులు జయరాం, కమతం రాజా, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

5వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

బద్వేల్ మేజర్న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డు పల్స్ పోలియో కార్య క్రమాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు సిం గరయ్య, యువ నాయ కులు కొంకుల రవి కుమార్, సూరే ప్రశాం త్, సింగసాని రమణయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ కార్యక్రమం 0–5 సంవత్సరాల చిన్నారుల కోసం నిర్వహించే మహా ఆరోగ్య కార్యక్రమం అని తెలిపారు.బద్వేల్ పురపాలక సంఘం లోని ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి 25000 వితరణ కౌన్సిలరును అభినందించిన ఎంపీ



పులివెందుల మేజర్న్యూస్: పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలకు సౌండ్ సిస్టం సంబంధించి మైకులు సుమారు 17000 గల మైకును 21వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ వితరణ అందించారు. అలాగే పట్టణంలోని భాకరాపురంలో ఉన్న రామాలయానికి ఆలయ అభివృద్ధికి 25వేల రూపాయలను నగదును ఇవ్వడం జరిగింది. ఈ నగదును భాకరాపురంలోని ఆడిటోరియంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇం చార్జ్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ చేతుల మీదుగా నిర్వాహకులకు పాఠశాల హెడ్మాస్టర్‌కు అందజేశారు. సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడు తూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవాటు చేసుకోవాలన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణను ఆయన అభినం దించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప వెంకటాపురం గ్రామా నికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు రమేష్ చిన్న రంగాపురం మధు సర్వోత్తమ్ రెడ్డి రసూల్ కిషోర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు



ఖాజీపేట మేజర్న్యూస్: వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కాజీపేట ,ఎం ఆర్ %ఉ% ఎంఏ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,మైదుకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురాం రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి, లు విచ్చేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అక్కడే తన వంతు బాధ్యతగా రక్తదానం చేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి. అనంతరం వారు అభిమానుల సమక్షంలో భారీ కేకు ను కట్ చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ...వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ మరింత పార్టీని బలపరిచేందుకు పంచాయతీ కమిటీలు, మరియు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేశారని దీనివల్ల వైసీపీ నాయకుల్లో నూతన ఉత్తేజం కలిగిందని రాబోయే రోజుల్లో కచ్చితంగా వైసీపీ పార్టీ అధికారం చేపడుతుందని భరోసా కల్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో వైసిపి నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారే కానీ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పని ఏది చేయలేదని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడిందని మరల వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ ను సీఎం చేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎన్ని అక్రమ కేసులు బనాయించిన భయపడే ప్రసక్తే లేదని ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి,రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ పాలకొలను. లక్ష్మీనారాయణ రెడ్డి. జిల్లా వైసీపీ జనరల్ సెక్రెటరీ పివి రాఘవరెడ్డి, కాజీపేట మండల అధ్యక్షుడు దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య. మండల యువత అధ్యక్షుడు రమణ. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి లక్ష్మయ్య. రైతు విభాగం జి నాగిరెడ్డి.మరియు నియోజకవర్గ. మండల వ్యాప్తంగా ఉన్న సర్పంచులు జెడ్పిటిసి లు వార్డు మెంబర్లు.వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పల్స్‌పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో నిర్వహించిన పోలియో కార్యక్రమంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆయన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం చిన్నారుల ఆరోగ్య రక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

జగనన్న జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు అరవిందనాథరెడ్డి దుస్తులు పంపిణీ

పులివెందుల మేజర్‌న్యూస్: జననేత వైయస్ జగన్ 53వ జన్మదిన సందర్భంగా 30 మంది దివ్యాంగులకు సింహాద్రిపురం వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత వెన్నపూస అరవిందనాథరెడ్డి దుస్తులు వితరణగా అందించారు. పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీచైర్మన్ గోటూరు చిన్నప్ప, హాలు గంగాధర్ రెడ్డి తదితరులు జగన్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. జగనన్న ఆయురారోగ్యాలతో, అప్రతిహత ప్రజాదరణతో అదుతే విజయాలు సాధించి, ఆంధ్రరాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు, తనదైన శైలిలో సువర?పాలన అందించేందుకు తగిన శక్తియుక్తులను ఆదేవుడు ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సీనియర్ వైఎస్ఆర్సిపి నేత, ప్రముఖ రైతునాయకులు వెన్నపూస అరవిందనాథరెడ్డిని దుశ్యాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన సింహాద్రిపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బిదినంచర్ల బ్రహ్మానందరెడ్డి తదితరుల చేతుల మీదుగా 30 మంది దివ్యాంగులకు, అరవింద నాథరెడ్డి సమకూర్చిన దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిని వికలాంగుల సంఘంసభ్యులు ఘనసన్మానం చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైయస్సార్ వికలాంగుల విభాగం పులివెందుల కన్వీనర్ చాగలేటి భాస్కర్, లోమడ హృషి కేశవరెడ్డి, సోమా చెన్నకేశవరెడ్డి, రామగిరి జనార్దన్ రెడ్డి, కాంబల్లె జగన్, ప్రముఖ సినీ నటుడు పద్మనాభం కుమారుడు ఆనంద్, కామధేను టెక్స్ టైల్స్ యజమాని చాంద్ బాషా, కౌన్సిలర్ దాసరి చంద్రమౌళి, హరి, ఈశ్వరయ్య, బలిజ పల్లె గంగిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరులో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం 99 శాతం నమోదైంది. మొత్తం 3881 మంది చిన్నారులకు గాను 3918 మందికి పోలియో చుక్కలు వేశారు. పి హెచ్ సి వైద్య అధికారి మండలంలోని పల్స్‌పోలియో కేంద్రాలన్ని పరిశీలించి పోలియో చుక్కలను వేసి పోలియో కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెల్త్ సూపవైజర్ సుబ్బారామయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గణిత శాస్త్రవేత్త రామానుజన్ పుట్టినరోజే గణిత దినోత్సవం

నేడు జాతీయ గణిత దినోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జాతీయ గణిత దినోత్సవం డిసెంబరు 22న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారు.

ప్రారంభం : 2012 ఫిబ్రవరి 26న మద్రాస్ విశ్వవిద్యాలయంలో జరిగిన రామానుజన్ 125వ జయంతి ప్రారంభ వేడుకల్లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు.

కార్యక్రమాలు: డిసెంబరు 22న దేశవ్యాప్తంగా పాఠశాలలు, విశ్వవిద్యాలయాలలో విద్యా కార్యక్రమాలతో జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటారు.

గుర్తింపు: సంఖ్యాశాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 1962వ సంవత్సరంలో రామానుజన్ 75వ జన్మదినం నాడు స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయడమేకాకుండా 125వ జయంతి సందర్భంగా 2012ను జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది. 2017లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా లోని కుప్పంలో రామానుజన్ మర్ పార్క్ ప్రారంభించబడింది.

ప్రాముఖ్యత:

గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది. గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగాలలోను ముందంజ వేయలేదు. దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుంది, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకు గణితమే ప్రాతినిధ్యం వహిస్తున్నది. గణితం కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత, క్రిప్టోగ్రఫీ వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు, సమస్యల పరిష్కారానికి గణితమే ప్రధానం. గణితముతో సమస్యలను అధిగమించి, పరిష్కరించి అన్ని సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు శాస్త్రజ్ఞులు తేవటం జరుగుతుంది. ప్రపంచములో గణితం నిరంతరం మారుతున్న రంగాలలో వ్యాపారాలు, ప్రభుత్వాలు తమ నిర్ణయాలు తీసుకోవడానికి గణిత నైపుణ్యంపై ఆధారపడతాయి. ఆధునిక ప్రపంచంలో గణిత నైపుణ్యం అత్యంత సాధారణ అనువర్తనాలు వ్యాపారం, ఆర్థిక (ఫైనాన్స్) ఇంజనీరింగ్ లో ఉన్నాయి. వ్యాపారంలో, ఆర్థిక నిష్పత్తులు, ప్రకటనలను లెక్కించడానికి, సమాచారం (డేటా) విశ్లేషించడానికి, భవిష్యత్తు ఆర్థిక ధోరణులను అంచనా వేయడానికి గణిత నైపుణ్యాన్ని ఉపయోగిస్తారు. ప్రపంచములో అందరు ఏదో ఒక రూపంలో గణితం తమ జీవితాలలో వాడటం జరుగుతుంది. భూమి వాతావరణం, గ్లోబల్ వార్మింగ్ ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోవడానికి పరిశోధకులను అనుమతించడం ద్వారా గణితశాస్త్రం వాతావరణ మార్పుల అధ్యయనానికి గణనీయమైన సహకారం అందించింది. అంటు వ్యాధులు, వాటి మూలాలు, వాటి వ్యాప్తి, నియంత్రణకు సంబంధించి భూమి లోని సహజ వ్యవస్థల డైనమిక్స్ను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ప్రపంచంలో గణితం సామజిక రంగాలలో (సోషల్ స్టడీస్) లో భాగంగా ఉంది, ఎందుకంటే దేశం సామాజిక అంచనాలు లెక్కగట్టడానికి, అన్వేషించడంలో సహాయపడుతుంది, ఆదాయ అసమానత, రాజకీయ ధ్రువీకరణను గుర్తించడంలో సహాయపడుతుంది. గణిత డేటాను ఉపయోగించి వారు అంతర్లీన నమూనాలను గుర్తించగలరు, భవిష్యత్తు ధోరణులను మరింత కచ్చితంగా అంచనా వేయవచ్చు. గణితం ప్రతి అంశం లేదా రూపం ప్రతిరోజూ మన జీవితాలను ప్రభావితం చేస్తుంది. ప్రజలు పనిచేసే రంగంలో, అది వైద్యం, వాతావరణ శాస్త్రం లేదా క్రిప్టోగ్రఫీ మొదలైన వాటిలో మీరు ఎల్లప్పుడూ దాని ప్రభావాన్ని చూస్తాము. అంతరిక్షంలో జీవం యొక్క సంభావ్యతను నిర్ణయించడానికి వ్యోమగాములు దీనిని ఉపయోగిస్తారు, గణాంక శాస్త్రవేత్తలు జనాభా ధోరణులను అంచనా వేయడానికి సమాచారం (డేటా) పై ఆధారపడతారు, ఒక సంస్థ బాగా పనిచేస్తోందా లేదా నష్టాలను కలిగిస్తుందో తెలుసుకోవడానికి అకౌంటెంట్లు దీనిని ఉపయోగిస్తారు. గణితం లేకపోతే ప్రపంచం పురోగతి సాధించలేదు అని చెప్పవచ్చును.

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంజా సోమశేఖర రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక రాష్ట్ర ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆయన అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, నియామకాలు మరియు పదోన్నతులపై, అలాగే తాత్కాలిక ప్రాతిపదికన గత 15 సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించడం జరిగినది. రాష్ట్ర విభజన తరువాత ఉద్యోగుల అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోగా, కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్ళబుచ్చుతుంది. ప్రతిశాఖలో ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతూ తమ విధులను నిర్వర్తిస్తున్నారు. మరీ ముఖ్యంగా తాత్కాలిక నియామకాల ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులు చాలీచాలని జీతాలతో కుటుంబ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కావున ప్రభుత్వము తక్షణమే క్రింద కనబరచిన సమస్యల పట్ల చర్యలు చేపట్టాలని తీర్మానించారు,

తీర్మానాలు:-

1. ఇన్సర్విస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి
2. ప్లానింగ్ డిపార్ట్మెంట్లో ఉన్న ఖాళీలను వెంటనే నింపాలి. అలాగే 30 సంవత్సరముల సర్వీసు నిండిన పదోన్నతికి నోచుకోవడం లేదు. కాబట్టి కొత్త ప్రమోషన్ ఛానెల్ రూపొందించాలి.
3. అర్బన్ లో మాత్రమే ఉన్న శానిటేషన్ సెక్రటరీ పోస్టును గ్రామపంచాయతీ పరిధిలో కూడా కొత్తగా ఏర్పాటు చేయాలి.
4. జి.పి.ఎస్ వారందరికీ ఓ.పి.ఎస్ ను అమలు చేయాలి.
5. గ్రామ మరియు వార్డు సచివాలయ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ వెంటనే మంజూరు చేయాలి.

అలాగే స్టేట్ సబర్డినేట్ సర్వీసు రూల్స్ ఏర్పాటు చేయాలి.

6. గత 15 సంవత్సరాలుగా గ్రామస్థాయి అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న క్షేత్రస్థాయి వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గురుకుల పాఠశాలలు మరియు కస్తూరిబా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు కార్యాలయంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్స్ లను కొనసాగిస్తూ మెరుగైన జీతభత్యాలతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలి.
7. కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ లకు ఇదివరకే అమలు చేసి ఉన్న జీ.వో ఎం.ఎస్ నెంబర్ : 114ను అమలు చేస్తూ తక్షణమే వారి సర్వీసును కర్మబద్ధీకరించాలి. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కే గరుడాచలం, జనరల్ సెక్రటరీ జి ఎన్ సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పి నాగేంద్రారెడ్డి, ఎం వెంకటసుబ్బయ్య, పి దివాకర్ మరియు ఆంజనేయులు పాల్గొన్నారు.

సకల రోగాలకు ధ్యానం దివ్య ఔషధం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 6/ 12/ 2024న ప్రకటించిందని, ఈ సందర్భంగా స్థానిక విజయనగరం వీధిలోని ఓం శాంతి భవనంలో ఏర్పాటు చేసిన రెండవ వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమంలో ధ్యాన శిక్షకురాలు శాంత మాట్లాడుతూ: దైనందిన జీవితంలో నానాటికి పెరుగుతున్న వత్తిడిని అధిగమించేందుకు పలు రకాల శారీరక రుగ్మతలను తొలగించుకునేందుకు ధ్యానం తప్పనిసరిగా అలవర్చుకోవాలని అన్నారు. అరిషడ్వర్గాలను జయించేందుకు ఇంద్రియాలను, మనసును నిగ్రహించుకునెందుకు మానసిక ప్రశాంతతను పొందేందుకు ధ్యానం ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుందని అన్నారు. భగవద్గీత లోని మన్మనాభవ మహా మంత్ర ప్రక్రియ శరీరంను, శరీరం యొక్క సర్వ సంబంధాలను మరచి, మనసును ఒక్క భగవంతునిపై నిలిపి ధ్యానించడం వల్ల ఆత్మీకానందమును అనుభూతి చేయవచ్చునని, ఆత్మ, పరమాత్మల ఉత్కృష్టమైన కలయిక వల్లే ఈ ధ్యానం సర్వ శ్రేష్టమైనదని ఎళీళీషంలు మునులు పూర్వమే పేర్కొన్నారని గుర్తు చేశారు. విశ్వ శాంతికి, విశ్వ మానవ కళ్యాణం కోసం ప్రతి మనిషి ధ్యానం ను తన జీవితంలో ఒక భాగంగా చేసుకొని సాధన చేయాలన్నారు. ధ్యానం సాధన చేసే మనిషి జీవితం దర్శనీయం అనుసారనీయం పూజనీయం అవుతుందని, ధ్యానం మనో వైజ్ఞానిక మానసిక చికిత్సలతో మిళితమైందని ధ్యానం చేయడం వల్ల మానవులకు సర్వ సమస్యలు ఒత్తిడిల నుండి విముక్తి లభిస్తుందని పేర్కొన్నారు. ధ్యానం మనిషికి సంయమనం బోధిస్తుందని ఆచరణలో తులనాత్మకతానిస్తుందని పేర్కొన్నారు. సాధకుల చేత ప్రత్యేకంగా ముద్రలతో ధ్యానం సాధన చేయించారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: పల్స్ పోలియో కార్యక్రమంలో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం మాట్లాడుతూ మైలైటిస్ వ్యాధి అనేది పోలియో వైరస్ వల్ల వచ్చేదని, కండరాల బలహీనత, కాళ్లు చేతులు పడిపోవడం, పక్షవాతం సంభవించడం జరుగుతుందన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు రూజ్ వెల్ట్, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి పోలియో వ్యాధికి గురైన వారన్నారు. ఈ వ్యాధికి మందు లేదని, దీనిని పోలియో వ్యాక్సిన్ తో పూర్తిగా నివారించవచ్చని సూచించారు. 1972లో పోలియో వ్యాక్సిన్ టీకాలు వచ్చినప్పటికీ, 1995 నుంచి దేశమంతా ఒకరోజు వేసేందుకు ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. 2014లో భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివ్ధి అధికారి నాగభూషణం రెడ్డి, నాయకులు సుబ్రమణ్యం, అమర్, ఉత్తన్న, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు



కాశినాయన, మేజర్న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైయస్. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాశి నాయన మండలం బాలమ్మ సత్రంలో పార్టీ మండల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు ప్రభాకర్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, గార్ల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గం యువ నాయకుడు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, వారి చేతుల మీదుగా కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ఉద్దేశంతో "జగనన్నకు చెబుదాం" అనే రచ్చబండ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా చీరలు పంపిణీ

భారీ కేక్ కటింగ్, ఘనంగా వేడుకలు

వేంపల్లె, మేజర్న్యూస్: మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేసినట్లు వైస్ ఎంపీపీ, ప్రచార కమిటీ కన్వీనర్ బాబాషరీఫ్ వెల్లడించారు. ఆదివారం స్థానిక పాత స్టేట్ బ్యాంక్ ప్రాంతంలో భారీ కేక్ కట్ చేసి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సీపి ప్రభుత్వంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందించారన్నారు. ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేసి, స్వీట్లు పంచి పెట్టారన్నారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కొరుకుంటున్నానని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్, ఉపాధ్యక్షుడు మునీర్, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

పోరుమామిళ్ల, మేజర్న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధమూర్తి రాజశేఖర్ రెడ్డి బైరెడ్డి జగదీశ్ రెడ్డి ఆదిబోయిన మాలకొండయ్య ఆర్థిక సహకారంతో దాదాపు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల ఉపాధ్యక్షులు సీ ఎం బాష, చెన్ను రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఎల్లప్పుడూ ఆయనకు ప్రజల మద్దతు దేవుని ఆశీర్వాదాలు నిండుగా ఉండాలని, రాబోవు 2029 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి మరల ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకి అండగా నిలబడి పార్టీ అభివ్ధి కోసం అహర్నిశలు కష్టపడదామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ఖాజా, రఫీ, భాష, రవి, నవీన్, పండు మరియు పార్టీ కార్యకర్తలు తులసి సురేష్ మహబూబు పీరా రుద్రవరం ప్రసాద్ బాలుడాచారి ఇండ్ల చెన్నారెడ్డి శేషిరెడ్డి దూల రఘురామిరెడ్డి కొండ పెద్ద సుబ్బారెడ్డి శ్రీనివాసుల రెడ్డి వీరాంజనేయులు లకు ధన్యవాదాలు తెలిపారు.

సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలకు మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి హాజరయ్యారు. నూతనంగా ఎన్నుకోబడిన రచ్చబండ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జగనన్న పుట్టిన రోజు సందర్భంగా కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతూ ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు కావడం జరుగుతుంది. రైతులకు గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారని. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స మెంటు రాక ఇబ్బందులు పడుతున్నారని. ఆరోగ్యశ్రీ పని చేయక అనారోగ్యానికి గురి అయిన వారు ఇబ్బందులు పడుతున్నారని. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం జరుగుతున్నదని ఈ ప్రభుత్వం అప్పులు చేయడం తప్ప అభివ్ధి ఏమాత్రం లేదని అన్ని రంగాల్లో విఫలమైందని ఆయన అన్నారు. నూతన ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు చవ్వావెంగల్ రెడ్డి,చిన్న వీరభద్రుడు, క్రిష?రెడ్డి,వెంకటయ్య. క్రిష?య్య. జి సుబ్బరాయుడు. నాగమణి. నాయబ్. వెంకటసుబ్బయ్య. డాక్టర్ భాష. రసూల్. రజాక్. కళ్యాణ్. కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

పులివెందుల, మేజర్న్యూస్:రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలను పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ అజ్జగుట్ట భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బలరామిరెడ్డి బాల గంగిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ రెండవసారి ముఖ్యమంత్రిగా వైస్ జగన్మోహన్ రెడ్డి చేసుకోవాల్సిన బాధ్యత మన ప్రాంత ప్రజలపై ఉందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ముందుగా గ్రామంలోని సుంకులమ్మపేటలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి పాపయ్య యాదవ్ శంకర్ ఉమేష్ రెడ్డి గంగిరెడ్డి రషీద్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న నిండు నూరేళ్లు ఆరోగ్యాలతో ఉండాలి

పులివెందుల మేజర్న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు వైఎస్ఆర్సిపి నాయకుడు కొమర హరినాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కట్ చేశారు. మెయిన్ బజార్‌లోని బోలెవార్డు దగ్గర ఉన్న రిజ్వానా సీట్ కవర్స్ బ్యాగుల దుకాణంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దేవుని ప్రార్థించడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయామంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అర్హులైన పేద ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగింది అన్నారు రెండోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అబద్ధ హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు చంద్రబాబు కూటమి సర్కారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప. పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైఎస్ఆర్సిపి మాజీ నూర్వా సంఘం అధ్యక్షుడు రసూల్, రఘురాం, శ్రీరామ్ కనక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తాళ్లపల్లిలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

వేంపల్లె, మేజర్న్యూస్: మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామక క్రిషా?రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాంప్రసాద్, రమణయ్య, బిసి నేత సుదర్శన్, ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కుమార్ బాషా, గంగన్న, నాగేష్, గురివిరెడ్డి, చెన్నారెడ్డి, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊటుకూరులో వై సి పి అధినేత జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్.: కమలాపురం నియోజకవర్గం ఊటుకూరు రింగ్ రోడ్డులోని వైయస్సార్ సర్కిల్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కమలాపురం నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.జగనన్న నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజాసేవలో వైఎస్ఆర్సీపీ ముందుండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పాల్గొని జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు

కాశి నాయన మేజర్‌న్యూస్: కాశినాయన మండలంలోని బాలాయపల్లి గ్రామంలో వైయస్సార్ ముద్దుబిడ్డ, నేటి పేదల పాలిట పెన్నిధి మాజీ ముఖ్యమంత్రివర్యులు , వైయస్, జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను బాలాయపల్లెలోని మారెమ్మ దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద, కాశి నాయన మండల అధ్యక్షుడు హనుమంతు రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, మరియు జిల్లా వైయస్సార్సీపి యాక్టివేట్ నెంబర్ చిత్త రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలసి జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలపాలిటీ ఆశాజ్యోతి , ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి 2029వ ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సర్పంచ్ తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న తిరుమలరెడ్డి,వై ఎస్ ఆర్ సి పి, నాయకుడు, శ్రీనివాసులు రెడ్డి,వీరారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వైయస్సార్ సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలసపాడులో పల్స్ పోలియో కార్యక్రమం

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలం సిద్ధ మూర్తి పల్లె గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సాయి తేజ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలం లో అన్ని గ్రామాలలో పోలియో రహిత సమాజం ఉండాలని ఆ విధంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

ప్రజా క్షేమాన్ని కాంచించే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి
ప్రొద్దుటూరులో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా క్షేమాన్ని కాంచించే వ్యక్తి అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ప్రదాతగా ఎన్నో పథకాలు అమలు చేసిన జననేత అని వివరించారు. జగన్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగానే కాక, దేశ విదేశాల్లోని తెలుగు వారు ఘనంగా చేసుకుంటున్నారని తెలిపారు. జగన్ తిరిగి ముఖ్య మంత్రి కావాలని, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందివ్వాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక బొల్లవరం ఆంజనేయస్వామి గుడి వద్ద వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ పెద్దిరెడ్డి శౌరి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలకు వైసీపీ కుటుంబ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రసవించిన మాతృమూర్తులకు, రోగులకు కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన పండ్లు, బ్రెడ్లు ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు.

అన్నదానం, వస్త్రదానం

అదేవిధంగా మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు యాకోబు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు.

కౌన్సిలర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

కాగా సాయంత్రం వైఎంఆర్ కాలనీలోని 4 వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలలో మహిళలకు చీరలు పంపిణీ

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని వై.యస్.ఆర్.సి.పి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని లింగాల మండలం గుణకనపల్లె గ్రామంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి లింగాల మండలాధ్యక్షుడు వెంగళ్ రెడ్డి (బాబు) పాల్గొని, పార్టీ కమిటీ సభ్యులతో కలిసి తీర్మాణం చేసి అలాగే రచ్చబండ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల రైతు అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ షఫీ, ఉపసర్పంచ్ సూరి, సూర్యనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, కొండారెడ్డి, మునిరెడ్డి, అబ్జర్వర్ జగన్‌రెడ్డి, అంబకపల్లి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలకు చీరలు, స్వీట్లు

పంపిణీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని సామాజిక సేవతో మిళితం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల్ నాయకులు, గ్రామ మహిళలు పెద్దలు పిల్లలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టీయూసి ఆధ్వర్యంలో రక్తదానం

- అధ్యక్షుడు చల్లా బాలాజీ - ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

వేంపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్టీయూసి(కార్మికవిభాగం) అధ్యక్షుడు చల్లా బాలాజీ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఆదివారం మాజీ సిఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందులలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితో కలిసి చల్లా బాలాజీ పాల్గొన్నారు. అనంతరం 25 మంది రక్తదానం చేశారు. తమ అభిమాన నాయకుడు, వైఎస్ఆర్సీపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా తన కార్మిక విభాగం నుంచి రక్తదానం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్టీయూసి కార్యవర్గ సభ్యులు ప్రసాద్, చలపతి, నాగేశ్వరరావు, సుబ్బారావు, వెంకటేష్, రామయ్య, సుబ్బయ్య, రమేష్, రమణ, చంద్రమోహన్, శంకర్ రెడ్డి, సుందర్, అంకయ్య, ఈశ్వరయ్య, గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు:

కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గాజులపల్లి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్ఆర్సిపి అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.అనంతరం వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మాజీ సర్పంచ్ గాజులపల్లి ,పెద్దిరెడ్డి మాట్లాడుతూ మండలంలో కార్యకర్తలు అందరూ సైనికులు వల్లే పనిచేసి ప్రస్తుతం రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.